

19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 2 నవంబర్ 2025 : పేజీలు 10


# దిగుబడి... దిగాలు

◆ భారీ వర్షాలకు పంట నష్టం ◆ ఆందోళన చెందుతున్న రైతన్నలు



పత్తి పంట దిగుబడి తగ్గిందని చూయిస్తున్న రైతులు (ఫైల్ ఫోటో)

పత్తి ధర వివరాలు

| ఏడాది | | ధర (క్వింటాళ్లుకు) |
|---|---|---|
| 2022 | - | రూ. 5.725 |
| 2023 | - | రూ.6.025 |
| 2024 | - | రూ.7.400 |
| 2025 | - | రూ.8.110 |

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 01): రైతులకు సిరులు కురిపించే తెల్ల బంగారం దిగుబడి తగ్గింది. మార్కెట్లో డిమాండ్ ఉన్నా వర్షాల కారణంగా ఆశించిన మేర పంట చేతికి రాలేదు.పత్తి పంటను మూడు పర్యాయాలు ఏరేవారు ప్రస్తుతం ఒకే దశలో పూర్తి అవుతుందని రైతన్నలు అంటున్నారు. భారీ వర్షాల కారణంగా పత్తి దిగుబడి తగ్గింది.ఎకరాకు 10 నుండి 18 క్వింటాళ్ల దిగుబడి రావలసి పత్తి ఐదు క్విం టాళ్లకు మించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక మునుపు ఇక్కడి వ్యాపారస్థులు మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు వెళ్లి పత్తి విక్రయాలు చేపట్టేవారు.

మిగతా 3లో

## మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్ (నవంబర్ 01): మైనారిటీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులోని ఓ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్య క్రమంలో మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో

మిగతా 2లో



## మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది

- ప్రతి పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



కోడి పిల్లల యూనిట్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 01): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎన్నెన్నో పథకాలను ప్రవేశపెట్టి

మిగతా 3లో

## డీసీసీ పగ్గాలు

# మళ్లీ రెడ్డికే...?!

○ తెరపైకి మల్‌రెడ్డి రాంరెడ్డి పేరు ○ దాదాపు ఖరారు, అధికారికంగా ప్రకటించడమే ఆలస్యం? ○ ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్ హైకమాండ్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 01) :

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నిక రోజుకో మలుపు తిరుగుతోంది. డీసీసీ పగ్గాలు రాజిరెడ్డికి అప్పగిస్తున్నట్లు నిన్న మొన్నటి వరకు పార్టీలో ప్రచారం ఉపందుకోగా.. తెరపైకి మరో అభ్యర్థి మల్‌రెడ్డి రాంరెడ్డి పేరు వినిపిస్తోంది. ఇప్పటి వరకు డీసీసీ బరిలో లేని ఈ అభ్యర్థి పేరు వినిపిస్తుండటం... పార్టీలో చర్చనీయాంశంగా మారింది. డీసీసీ పగ్గాలు ఇతనికే అప్పగించ నున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. డీసీసీ ఎన్నిక ప్రకటన ఇక అధికారికంగా ప్రకటించమే ఆలస్యమని విశ్వసనీయ సమాచారం. మరోసారి రెడ్డి సామాజిక వర్గానికి పదవి దక్కనుంది. ఎస్సీ, బీసీల కు అవకాశం కల్పించాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

మిగతా 2లో



# మహా చండీ హెూమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లోని శ్రీ సాయి బృందావన క్షేత్రంలో శ్రీ స్వామి సిద్ధయోగి పర్యవేక్షణలో నిర్వహించిన రుద్ర సహిత మహా చండీ హెూమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. చండి హెూమం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగిందని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబా ను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్, స్థానిక కాలనీవాసులు సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 01) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సంఘం పాలకవర్గ సభ్యులు కొత్త రాంరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, బీజేపీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బలదేవరెడ్డి, రైతులు, డీసీఎంఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**మొదటిపేజీ తరువాయి...** కృషి చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. త్వరలోనే మరికొంత మంది మైనారిటీలకు కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు. మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం పనికూడా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ పగ్గాలు మళ్లీ రెడ్డికే..?!

**మొదటిపేజీ తరువాయి...** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇతని సోదరుడు ప్రస్తుత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇరువురు 2023 శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించారు. మల్‌రెడ్డి రంగారెడ్డికి ఇబ్రహీంపట్నం శాసన సభ నియోజకవర్గం నుంచి టికెట్ దక్కడంతో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇతని సోదరుడు మల్‌రెడ్డి రాంరెడ్డి ఎల్బీనగర్ శాసన సభ నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డాడు. ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించి భంగపడ్డ మల్‌రెడ్డి రాంరెడ్డికి అధిష్టానం రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 17 అసెంబ్లీ స్థానాలు ఉండగా రంగారెడ్డి జిల్లాలో 8, వికారాబాద్ జిల్లాలో 4, మేడ్చల్ జిల్లాలో 5 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను షాద్‌నగర్, కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. అలాగే వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, తాండూరు, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. మేడ్చల్ జిల్లాలోని 5 స్థానాలను హస్తం పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ శాసన సభ స్థానం నుంచి విజయం సాధించిన రేవంత్‌రెడ్డి సీఎంగా కొనసాగుతున్నాడు. వికారాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన గడ్డం ప్రసాద్‌కుమార్ స్పీకర్‌గా కొనసాగుతున్నారు. గతంలో ఉమ్మడి జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు కేబినెట్ విస్తరించినా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కలేదు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవిపై గంపెడాశలు పెట్టుకున్నాడు. మొదటి నుంచి మంత్రి పదవి తనకే వస్తుందని ఆశపడిన ఆయనకు మంత్రి పదవి దక్కక పోవడంతో ఆయన అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం ఆయనను బుజ్జగించే ప్రయత్నంలో భాగంగా అతని సోదరుడు రాంరెడ్డికి డీసీసీ పగ్గాలు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజాస్వామ్య బద్ధంగా, పూర్తి పారదర్శకంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక నిర్వహిస్తామని ప్రకటించిన హైకమాండ్ అందుకు బిన్నంగా వ్యవహరిస్తుందన్న విమర్శనలు వినిపిస్తోన్నాయి. అధ్యక్ష పీఠాన్ని ఆశిస్తూ 43 మంది ఆశావహులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకోసం హైకమాండ్ పరిశీలకును నియమించింది. ఈ పరిశీలకులు జిల్లాలో పర్యటించి పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించింది. డీసీసీ పీఠాన్ని ఆశించిన ఆశావహుల ఆశలపై అధిష్టానం నీళ్లు చల్లబోతుంది. మల్‌రెడ్డి రాంరెడ్డి పేరును డీసీసీ అధ్యక్షుడిగా దాదాపు పేరును ఖరారు చేసినట్లు తెలిసింది. అధికారికంగా ప్రకటించడమే ఇక ఆలస్యమని సమచారం. అధిష్టానం ఇప్పటికే రాంరెడ్డికి రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. డీసీసీ పగ్గాలు ఎలా అప్పగిస్తారనే ప్రశ్నలు పార్టీలో ఉత్పన్నమవుతున్నాయి. పార్టీలో కష్టడిన నేతలకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే టికెట్ ఆశించిన నేతలు, నామినేటెడ్ పదవులు కోసం ఎదురు చూసిన నేతలు అధ్యక్ష పదవి తమకే వస్తుందన్న ఆశల పల్లకిలో ఉన్నారు. జోడు పదవులకు స్వస్తి చెప్పి పార్టీ కోసం అహర్నిషలు పనిచేసే నేతకు జిల్లా పగ్గాలు అప్పగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ప్లీజ్ ఒక్కసారి ఎస్సీకి చాన్స్ ?

ఈ సారి కూడా రెడ్డి సమాజిక వర్గానికి డీసీసీ పగ్గాలు అప్పగిస్తున్న తరుణంలో ఎస్సీ, బీసీకి చెందిన నేతలంతా తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా ఏర్పడి నప్పటి నుంచి ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు డీసీసీ పీఠాన్ని అధిరోహించలేరు. ఈ సారి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని ఎస్సీకి ఇవ్వాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఇప్పటి వరకు కొనసాగిన డీసీసీ అధ్యక్షులు వీరే..

ఇప్పటి వరకు డీసీసీ చీఫ్‌గా పదవి చేపట్టిన వారిలో ఓసీ, బీసీ నేతలున్నారు. జిల్లా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత బిక్షపతిగౌడ్, ఆ తర్వాత మైనార్టి నేత డీసీసీ పదవి చేపట్టారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన మరో బీసీ నేత కేఎం ప్రతాప్ అత్యధిక కాలం కాలం అధ్యక్ష పదవిని అనుభవించారు. జిల్లాల పునర్విభజన తర్వాత క్యామ మల్లేష్ రెండు సార్లు పదవీ చేపట్టారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 'క్యామ' పార్టీ టికెట్‌ను ఆశించారు. పార్టీ నుంచి ఆయనకు టికెట్ దక్కక పోవడంతో బీఆర్ఎస్‌లోకి చేరారు. ఈ సమయంలో డీసీసీ పగ్గాలను చేవెళ్ల మండలం ముడిమ్యాలకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పడాల వెంకటస్వామికి అప్పగించారు. తర్వాత జిల్లా సారిధిగా చల్లా నర్సింహారెడ్డికి అవకాశం దక్కింది. రెండు పర్యాలయాలు చల్లా నర్సింహారెడ్డి డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆయనకు టీయుఎఫ్ఐడీసీ చైర్మన్ పదవిని కట్టబెట్టింది.

పశ్చిమ రంగారెడ్డి నేతలకు దక్కని డీసీసీ పదవి?

జిల్లా ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జిల్లా పగ్గాలు చేపట్టిన వారిలో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన నేతలే ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి పాలనలో కూడ మేడ్చల్ జిల్లాకు చెందిన వ్యక్తే డీసీసీ పగ్గాలు చేపట్టారు. పశ్చిమ పశ్చి రంగారెడ్డి జిల్లాకు డీసీసీ పదవికి దక్కడం లేదు. ఈసారి పశ్చిమ రంగారెడ్డి నేతలకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లమ్మ శుక్రవారం సాయంత్రం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్.పి.టి.సి, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి శనివారం ఎక్వాయిపల్లికి చేరుకొని ఎల్లమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ 5వేలరూపాయలు ఆర్థికసహాయాన్ని మృతురాలి కుటుంబీకులకు అందజేశారు. కడ్తాల్ మండల కేంద్రానికి బీఆర్ఎస్ నాయకులు పోతుగళ్ళ మహేష్ శుక్రవారం గుండెపోటుకు గురై మృతిచెందడంతో శనివారం మహేష్ కుటుంబాన్ని జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పరామర్శించి తన ట్రస్టు ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఆయా గ్రామాలలో దశరథ్‌నాయక్ వెంట సింగిల్‌విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, సేవ్య నాయక్, వెంకటయ్య బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కడారి రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటేష్,మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు, నాయకులు బిక్షపతి, పాండు, మహేష్, కిష్టయ్య, రాకేష్, రాజేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

## బ్రెస్ట్ ఇమేజింగ్ , ఇంటర్వెన్షన్స్‌పై లైవ్ ట్రైనింగ్ వర్క్‌షాప్ నిర్వహించిన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ % డ% రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రేడియాలజీ మరియు ఇమేజింగ్ విభాగం ఆధ్వర్యంలో "బ్రెస్ట్ ఇమేజింగ్ %డ% ఇంటర్వెన్షన్స్" అనే అంశంపై లైవ్ ట్రైనింగ్ వర్క్‌షాప్‌ను నేడు రోజంతా నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌ను ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డా. జె. జగన్ మోహన్ రెడ్డి, అధ్యక్షులు, ఇండియన్ రేడియాలజికల్ %డ% ఇమేజింగ్ అసోసియేషన్ (ఇరియా ల్), తెలంగాణ చాప్టర్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వీరయ్య కొప్పుల , డా. కల్పనా రఘునాద్ , డా. ఫణి కోటేశ్వరరావు పాల్గొన్నారు సాంప్రదాయ ద్వీపప్రజ్వలనతో ప్రారంభమైన ఈ వర్క్‌షాప్‌లో ఆధునిక బ్రెస్ట్ ఇమేజింగ్ టెక్నిక్స్ మరియు ఇంటర్వెన్షనల్ ప్రొసీజర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. పాల్గొన్న వైద్యులు ఇమేజ్ గైడెడ్ బయాప్సీలు, వైర్ లోకలైజేషన్, స్టీరియోటాక్టిక్ బయాప్సీ, వాక్యూమ్ అసిస్టెడ్ ఇంటర్వెన్షన్స్ వంటి పద్ధతులను ప్రత్యక్షంగా అనుభవించి నేర్చుకున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. కె. వీరయ్య మాట్లాడుతూ, బసవతారకం హాస్పిటల్‌లోని రేడియాలజీ విభాగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ 3డి టోమోసింథసిస్, కాంట్రాస్ట్ ఎన్‌హాన్స్‌డ్ డిజిటల్ మామోగ్రఫీ, స్టీరియోటాక్టిక్ బయాప్సీ సిస్టమ్, వాక్యూమ్ అసిస్టెడ్ బయాప్సీ సదుపాయాలు కలిగి ఉన్నదని తెలిపారు. దేశంలోనే అత్యధిక బ్రెస్ట్ ఇమేజింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థల్లో బసవతారకం ఒకటిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తరువాత ముఖ్య అతిథి డా. జె. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, బసవతారకం హాస్పిటల్ వైద్యులు తమ నైపుణ్యం, అనుభవాన్ని ఇతరులతో పంచుకోవడం అభినందనీయమని అన్నారు. లైవ్ ట్రైనింగ్ సెషన్లు వైద్యులకు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను అందించడంలో సహాయపడతాయని, ఆంకాలజీ ఎడ్యుకేషన్‌ను అభివృద్ధి పరచడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని అన్నారు.

# దిగుబడి... దిగాలు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 01)ః
రైతులకు సిరులు కురిపించే తెల్ల బంగారం దిగుబడి తగ్గింది. మార్కెట్లో డిమాండ్ ఉన్నా వర్షాల కారణంగా ఆశించిన మేర పంట చేతికి రాలేదు. దీంతో గగ్గోలు పెడుతున్నారు.పత్తి పంటను మూడు పర్యాయాలు ఏరేవారు ప్రస్తుతం ఒకే దశలో పూర్తి అవుతుందని రైతన్నలు అంటున్నారు. భారీ వర్షాల కారణంగా పత్తి దిగుబడి తగ్గింది.ఎకరాకు 10 నుండి 18 క్వింటాళ్ల దిగుబడి రావలసి పత్తి ఐదు క్వింటాళ్లకు మించడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక మునుపు ఇక్కడి వ్యాపారస్థులు మహరాష్ట్ర తదితర ప్రాంతాలకు వెళ్లి పత్తి విక్రయాలు చేపట్టేవారు. సుమారు ఆరేళ్లుగా తాండూరు నియోజక వర్గంలో జిన్నింగ్ మిల్లుల సంఖ్య పెరుగటం... ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం... దిగుబడి తగ్గిపోవడంతో మిల్లుల యజమానులు దళారులను ఆశ్రయించవలసి వస్తుంది. గత మూడేళ్ల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు దిగుబడి పూర్తిగ తగ్గిందని పత్తి రైతులు అంటున్నారు. ప్రతి ఏటా పెట్టుబడులు రెండింతలు పిరిగిన దిగుబడి మాత్రం రావడం లేదని అంటున్నారు. అతివృషి, అనావృష్టితో కారణంగా సుమారు మూడేళ్ల నుండి రైతులు పత్తి సాగులో నష్టాలు చవిచుస్తున్నారు. నెల రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి పంటతో పాటు కంది, పెసర, మినుము, సోయ పంటలు కూడ పాడయ్యాయని మండలంలోని తట్టెపల్లి, ఆత్కూర్, పెద్దేముల్, మంబాపూర్, రుద్రారం, గోపాల్‌పూర్, ఇందూరు, నర్సపూర్, గాజీపూర్, మారేపల్లి, జనగాంతో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. గత ముడేళ్ల నుండి కంది పంట కంటే పత్తి సాగు విస్థిర్ణం పెరిగిందని వ్యవసాయ గుణాంకాలు చెబుతున్నాయి. పెద్దేముల్ మండలంలో పత్తి సాగు సుమారు 10వేల ఎకరాలకు పైగ సాగు చేయగా, రెండవ స్థానంలో కంది పంట ఉందని వ్యవసాయ శాఖ అధికారుల ద్వార తెలస్తుంది. మూడేళ్ల నుండి కురుస్తున్న వర్షాలకు పెట్టుబడులు కూడ సక్రమంగా రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పత్తి ధర వివరాలు :**

| ఏడాది | | ధర (క్వింటాళ్లుకు) |
|---|---|---|
| 2022 | - | రూ. 5.725 |
| 2023 | - | రూ.6.025 |
| 2024 | - | రూ.7.400 |
| 2025 | - | రూ.8.110 |

**ఒకే కోతకు పూర్తి ....**

పత్తి పంటను రైతులు గతంలో మూడు సార్లు వేరే వారు.ప్రస్తుతం దిగుబడి తగ్గడంతో ఒకే దశలో పూర్తి అవుతుందని అంటున్నారు.

పత్తి పంటలు సాగుచేసిన రైతులకు వరుణ దేవుడు నట్టైట ముంచేశాడని వాపోతున్నారు. కురిసిన భారీ వర్షాలకు కనీసం పెట్టుబడులు వస్తే పుణ్యం అని వేడుకుంటున్నారు.లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. కనీసం వేళల్లో పంటలు దక్కుతాయా లేదా అని ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.దానికి తోడు జిన్నింగ్ మిల్లుల సంఖ్య పెరుగడం, పత్తి పంట దిగుబడి తగ్గడంతో దళారులకు డిమాండ్ పలుకుతుంది. దళారులు గ్రామాలకు వెళ్లి రైతుల ఇండ్ల వద్ద నేరుగ విక్రయాలు చేస్తున్నారు.

## మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలనుప్రవేశపెట్టి అమలు చేస్తోంది



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య.

మొదటిపేజీ తరువాయి... అమలు చేస్తోంది అని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా 950 కోడి పిల్లల యూనిట్స్ ను వారు పంపిణీ చేశారు.అలాగే పెద్దేముల్ మండలానికి చెందిన 21 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ సంబంధించి 21 లక్షల రెండు వేల 436 రూపాయల చెక్కును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డ్వాక్రా మహిళలకు సంబంధించి సబ్సిడీ రుణాలను,తదితర పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.పేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వారు వెల్లడించారు.ప్రతి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్సీ ఎగ్గె మల్లేశం,డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, కోట్ పల్లి ,బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు:అంజయ్య, మాధవ రెడ్డి,యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,బషీరాబాద్ సొసైటీ ఛైర్మెన్ వెంకట్ రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అజయ్ ప్రసాద్,శంకర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,నర్సిరెడ్డి,అబిబ్ లాలా,ప్రభాకర్ గౌడ్,వడ్డే శ్రీను తోపాటు ఇందిరా మహిళా శక్తి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైవే గుంతలపై సిపిఎం ఆగ్రహం

**• మేడ్చల్‌లో రాస్తారోకో - వెంటనే మరమ్మతులు చేయాలంటూ డిమాండ్**




మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్ 1):
మేడ్చల్ నేషనల్ హైవే-44పై ఏర్పడిన ప్రమాదకర గుంతలకు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఫ్లైఓవర్ పనులు ప్రారంభమైనప్పటి నుండి హైవే అంతా గుంతల మయంగా మారిందని సిపిఎం మండల కార్యదర్శి ఎం.నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా,నరేష్ మాట్లాడుతూ, “ఫ్లైఓవర్ పనులు ప్రారంభమై చాలా కాలం అవుతున్నా, హైవేలో గుంతలు పెద్ద ఎత్తున ఏర్పడి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాడు. అధికారులు కూడా దీన్ని చూసి చూడనట్టు ఉండిపోతున్నారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం” అని తీవ్రస్థాయిలో విమర్శించారు.

**ఇప్పటికే 20మంది ప్రాణాలు కోల్పోయారు:**

ఈ గుంతల కారణంగా బైక్‌స్కిడ్‌లతో ఇప్పటివరకు దాదాపు 20మందికి పైగా బైకర్లు ప్రాణాలు కోల్పోయారని ఆయన తెలిపారు. “ఈ కుటుంబాలను ప్రభుత్వం ఎవరు ఆదుకోవడం లేదు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలి. కాంట్రాక్టర్ లైసెన్స్‌ను రద్దు చేయకపోతే భవిష్యత్తులో భారీ ఆందోళన తప్పదు” అని హెచ్చరించారు.

**ఫ్లైఓవర్ పనులు నత్తనడకన:**

ఫ్లైఓవర్ పనులు నిదానంగా సాగుతుండటంపై సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. “పనులు ప్రారంభించే ముందు రోడ్డును విస్తరించి తరువాత నిర్మాణం చేపట్టాలి. కానీ కాంట్రాక్టర్ రోడ్డుమీదే పనులు చేయడం వల్ల ట్రాఫిక్ జామ్‌లు పెరుగుతున్నాయి. ఈ హడావిడిలో ప్రమాదాలు మరింత పెరిగాయి” అని అన్నారు. గుంతలకు తక్షణమే మరమ్మతులు చేయించాలనీ, బాధ్యత లేని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలనీ సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.నరసింగరావు, ఎ.కొమురయ్య, ఎం.ప్రశాంత్, గా.వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి..
## బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు




**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 01)** యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని కుసుమసముద్రం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫాస్ట్ ఫుడ్ నూతన సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత సమయాన్ని వృధా చేసుకోకుండా ఏదో ఒక రంగంలో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్, ఎన్నికల కో కన్వీనర్ మల్లేష్, మాజీ ఉపాసర్పంచ్ మహమ్మాదాబాద్ లాలు, డ్యాగ నందు, దోషి వెంకటయ్య, వెన్నచేడ్ మొగులయ్య,అంజిలయ్య, వెన్నచేడు వెంకటయ్య, వెన్నచేడు బుగ్గయ్య, రాములు, బుర్ర పెంటయ్య, దొరేపల్లి చిన్నయ్య, చెంచు లాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విష్ణు శివాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**శామీర్ పేట,మేజర్ న్యూస్(నవంబర్ 01):**
అత్యంత పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లోని అతి పురాతనమైన అక్కన్న మాదన్న నిర్మించిన శ్రీ విష్ణు శివాలయం లో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా దేవస్థానం కమిటీ చైర్మన్ ఆడెపు ఉ వా వ ు ేహా శ్వ రి ఆధ్వర్యంలో శనివారం సా వ ు ా వి ా క్ సత్యనారాయణ స్వామి వ్రతాలు కన్నుల ప ం డ ు వ గా జరుపుకున్నారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పుణ్య దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, నిష్టగా, ఉపవాస దీక్షలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరుపుకున్నారు. ఈ సత్యనారాయణ స్వామి వ్రతంలో భాగంగా అష్టలక్ష్మీ పూజాది క్రతువులు అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పుణ్య దంపతులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసం పురస్కరించుకుని సామూహిక కుంకుమార్చన, కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలన పూజలు, వేధమంత్రోచ్ఛరణాల మధ్య కన్నుల పండువగా జరిగింది. వేదమూర్తులైన త్రిగుళ్ల వేంకటేశ్వర శర్మ సత్యనారాయణ స్వామి వ్రత కథ ను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలకించారు. అనంతరం జగన్ గూడ కు చెందిన దర్శి మానస వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు గ్రామ పెద్దలు, పుణ్య దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంటోనీ స్కూల్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 01):
ఘట్‌కేసర్ లోని సెయింట్ ఆంటోనీ స్కూల్ లో శనివారం విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేడ్చల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రాక్టికల్?గా సిపిఆర్ ఏవిధంగా చేయాలో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంటోనీ స్కూల్ కరెస్పాండెంట్ క్రిస్టినా- జార్జ్ క్విల్డన్,సెయింట్ ఆంటోనీ షేర్ అండ్ కేర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మార్టినా క్విల్డన్, వైద్యులు షెఫాలి, దివ్య, వాలంటీర్లు మోసెస్, మరియా శాంతి, జశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మణికొండలో రక్తదాన శిబిరం...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 1): మణికొండ మున్సిపల్‌లోని బిఆర్‌సి వద్ద హెల్పింగ్ హ్యాండ్స్ మదీనాగూడా షేర్ వారి ఆద్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం వల్ల అత్యవసర పరిస్థితులలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు. ఏ హస్పిటల్ నుండి అయినా రక్తం కావాలి అంటే హెల్పింగ్ హ్యాండ్స్ ఆద్వర్యంలో అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్. డా. మల్లీశ్వరి, శ్రీశైలం, వాసవి త దితరులు పాల్గొన్నారు.



## భూ క్రయవిక్రయాల సమయాలు జాగ్రత్తలు పాటించకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు

- సెల్ డిడి లింక్ డాక్యుమెంట్ లు సక్రమంగా ఉంటేనే కొనుగోలు చేయాలి
- నగర శివారులో భూముల ధరలు ఆకాశం తాకడంతో భారీగా మోసాలు జరుగుతున్నాయి : నార్సింగి సబ్ రిజిస్టర్ ఆంజనేయులు



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 01)ప్రజలు ఇండ్లను స్థలాలను కొనుగోలు చేసే సమయాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలని నార్సింగి సబ్ రిజిస్టర్ ఆంజనేయులు అన్నారు. భూ క్రయవిక్రయాలు కొనుగోలు చేసేవారు అన్ని విధాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మోసగాళ్ల వలలో పడి స్థలాలు కొనొద్దని తెలిపారు. ఈ మేరకు ఆయన పలు సూచనలు చేశారు. నగర శివారు ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో అడుగడుగునా మోసగాళ్లు పుట్టుకొస్తున్నారు. ఏమీ తెలియని అమాయక ప్రజలు అక్రమార్కుల ఉచ్చులో చిక్కుకొని తమ సర్వసాన్ని కోల్పోతున్నారు. ఇలాంటి మోసాల్లో అధిక శాతం నగర్ శివారులోని గండిపేట్ మండలంలో జరగడం వలన ఈ ప్రాంతంలో నివాసాలు స్థలాలు కొనుగోలు చేసేవారు ఆందోళన చెందుతున్నారన్నారు. స్థలం కొనుగోలు చేసే వ్యక్తులు మొదట స్థలానికి సంబంధించిన దస్తావేజులు లింక్ డాక్యుమెంట్లను సరిచూసుకోవాలి. తర్వాత ఆ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవడానికి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆ పత్రాలను చూపించి ఆ స్థలానికి సంబంధించిన సర్టిఫై కాపీని పొందాలన్నారు. దీంతోపాటు స్థలం విక్రయించే వ్యక్తి దస్తావేజులో ఉన్న వ్యక్తి ఒకరేనా అని ఆధార్ కార్డు పాన్ కార్డు ద్వారా వివరాలను తెలుసుకోవాలన్నారు. కొనుగోలు చేసే స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను చుట్టుపక్కల వారిని అడిగి విక్రయించే యజమాని పత్రాల్లో ఉన్న వ్యక్తి అతనేనా కాదా అనే వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ స్థలం పైన ఏమైనా వివాదాలు ఉన్నాయని లేక నిషేధిత జాబితాలో ఉన్నాయా అనే విషయం క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఇవన్నీ సరి చూసుకున్న తర్వాత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డిడి తీసి పత్రాలన్నీ సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఫేక్ డాక్యుమెంట్లను ఎలా గుర్తించాలి? ఈ మధ్యకాలంలో నార్సింగి కోకాపేట్ పుప్పాలగూడ మణికొండ మంచిరేవుల ప్రాంతాలలో ఫేక్ డాక్యుమెంట్లు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న నూతన రిజిస్ట్రేషన్ విధానంలో ఫేక్ డాక్యుమెంట్లు సాధ్యమైనంత వరకు ఉండవన్నారు. పాత దస్తావేజులు(లిఖితపూర్వకంగా) ఉన్న పత్రాలు ఫేక్ డాక్యుమెంట్లు ఉండే అవకాశం ఉంటుందన్నారు. అలా లిఖితపూర్వకంగా ఉన్న దస్తావేజులు ఉంటే క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే స్థలాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఇలా స్థలాన్ని కొనుగోలు చేసేవారు చాలా జాగ్రత్తలు తీసుకొని అవసరమైతే న్యాయవాదులను సంప్రదించి సలహాలు సూచనలు తీసుకుని స్థలాలను కొనుగోలు చేయాలని తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

### ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ



కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 01): ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరిగా వస్తుందని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ అన్నారు. మండలంలోని నేదునూరులోఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన ఎండి సర్వర్ పదవి విరమణ చేశారు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది పూలమాలలు, శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...31 సంవత్సరాలు పాఠశాలలో తన ఉద్యోగ సేవలు అందించారన్నారు. అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులు చేదోడువాదోడుగా ఉంటూ మంచిగుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. తన శేషజీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో పరిపూర్ణత సాధించాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మీ, ఉపాధ్యాయులు విజయమోహన్ రెడ్డి, సురేష్,గ్లోరి, కృష్ణ, కరుణాకర్, శాంతకుమారి, కౌసల్య, శ్రీవాణి, డాక్టర్ ఎండి బషీర్, పిడి అబ్దుల్లా, హసునోద్దిన్, సర్వర్ సతీమణి షాజహాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ కడ్మూరి రాములు మృతి బాధకరం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి
- చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 01) : ఆంధ్రప్రభ రిపోర్టర్ కడ్మూరి రాములు అకాల మృతి బాధకరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధు సూధన్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. ఇరువురు శనివారం ఉదయం వేర్వేరుగా షాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చేరుకున్నారు. రాములు పార్టీవ దేహానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించారు. రాములు ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటనించారు. ఎన్నో ఏళ్లుగా మృతుడు



రాములు ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రిపోర్టర్ రాములు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. వారి వెంట షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, రవీందర్, ఎంపీటీసీ అశోక్, తొంట వెంకటయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాంరెడ్డి, బందయ్య, దోస్వాడ సర్పంచ్ రాములు, తాళ్లపల్లి సర్పంచ్ పెంటయ్య, మద్దూరు మల్లేష్, తదితరులున్నారు.

## మృతుడి కుటుంబానికి ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 01):మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన నేనావత్ పంత్యానాయక్ (70) వృధాప్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న చెట్లగుట్టతాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలునాయక్ పంత్యానాయక్ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సమకూర్చి స్థానిక నాయకుల ద్వారా మృతుడి కుమారుడు చందర్‌నాయక్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటకుంటతాండతో పాటు మండలంలోని వివిధ తాండాల నాయకులు నేనావత్ సురేష్‌నాయక్, రమేష్‌నాయక్, రాజేందర్‌నాయక్, సాయి, మహేష్, నేనావత్ పాండునాయక్, లక్ష్మణ్‌నాయక్, ఆలా నాయక్, సర్ధార్‌నాయక్ , మోత్యానాయక్, దస్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఎమ్మెల్యే, వివిధ పార్టీల నేతల ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): మాడ్గుల మండలం సుద్ధపల్లి మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ సోదరుడు యాచారం శ్రీరాములుగౌడ్, అలివేలు దంపతుల కుమార్తె మహాశ్రీ వివాహం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ సోదరుడైన మహేష్‌గౌడ్‌తో శనివారం మాల్ ఎస్.వి.ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, గ్యార వెంకటయ్య, సుద్ధపల్లి మాజీ సర్పంచ్, డిసిసి ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మ, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె పవన్‌కుమార్‌రెడ్డి, చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, ఇర్విన్ మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మగౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు పాలకూర్ల రాజుగౌడ్, ఆర్. కృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్‌గౌడ్, సుద్ధపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల రామకృష్ణ, ఆమనగల్లు బార్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది ఏర్పుల రామకృష్ణ, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని రాజీవ్‌నగర్‌తాండకు చెందిన మేరావత్ ముత్యాలి వృధాప్యంతో శనివారం తెల్ల వా ం ు జా వ ు ు న మృతిచెందింది. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్‌నగర్‌తాండకు చేరుకొని ముత్యాలి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మృతురాలి కుటుంబీకులు చిన్నరాములు, తార్యనాయక్, పూర్య నాయక్, రేఖ్యనాయక్, తుల్చా నాయక్‌లతో పాటు మాజీ ఎంపిటిసి పంజుగుల జంగయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, తాండ కాంగ్రెస్ నాయకులు మేరావత్ రమేష్‌నాయక్, సంతోష్, గోపాల్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# యథేచ్ఛగా చెట్ల నరికివేత

● రోడ్డు పక్కన వృక్షాలకు మనుగడ కరువు ● కీసర హరిహర విలాస్ డెవలపర్లపై చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్





**కీసర,మేజర్ న్యూస్, (నవంబర్ 01 ):** మొక్కలు నాటి వృక్షాలుగా అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రభుత్వం, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలు ఓ వైపు శ్రమిస్తున్నా కొందరి వల్ల శ్రమంతా బూడిదలో పన్నీరులా అవుతోంది. నీళ్లు పోసి పెంచిన వృక్షాలను అడ్డంగా నరికేస్తున్నారు. రోడ్డు పక్కన చెట్లను వాణిజ్య సముదాయాల యజమానులు ఇష్టానుసారం తొలగిస్తున్నారు. వారికి స్థానిక ప్రజాప్రతినిధుల అండ ఉండడం గమనార్హం. కీసర ఔటర్ రింగు రోడ్డు నుండి కీసర గ్రామ ప్రధాన రహదారి మూలమలుపు వద్ద హరిహర విల్లాస్ డెవలపర్స్ పేరుతో ఓ గృహసముదాయాలు కొనసాగుతున్నాయి. ఆ లేఔట్‌లోకి వెళ్లేందుకు 30ఫీట్ల దారి ఉన్న విల్లాస్ లు కనిపించేందుకు అడ్డుగా ఉన్నాయని చెట్లను కొట్టేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యతని హరితహారంలో భాగంగా మొక్కల కోసం బడ్జెట్ కేటాయిస్తున్న విషయం తెలిసిందే. కానీ కీసర రింగు రోడ్డు ములమలువు వద్దనున్న ఈ హరిహర విల్లాస్ డెవలపర్స్ యజమానులు బాధ్యత మరిచి చెట్లను ఇష్టానికి తొలగిస్తున్నారు. చెట్ల నరికివేత కన్పిస్తున్నా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. తాజాగా దమ్మాయిగూడ కమిషనర్ చెట్ల సంరక్షణలో భాగంగా చిర్యాల్ నుండి కీసరగుట్ట వరకు ఔటర్ మీదుగా రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్ల మొదల్ల వద్ద రంగులను సైతం వేపించారు. సుమారు 15 ఏపుగా పెరిగిన చెట్లను కేవలం హరిహర విల్లాస్ డెవలపర్స్ స్వార్థానికి విల్లాస్ నిర్మాణాలు రోడ్డుకు కనిపించడం లేదనే అవి కనిపించాలని సెక్యూరిటిని పెట్టి మరి చెట్లను లేబర్‌తో నరికివేయించారు. ఎలాంటి అనుమతులు అటవీశాఖ నుండి పొందకుండ బాధ్యత మరిచి చెట్లను నరిపించిన ఆ విల్లాస్ డెవలపర్స్‌పై చట్ట ప్రకారం కేసులు నమోదుచేయాలని పర్యావర ణ ప్రేమికులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

ఫారెస్ట్ రేంజ్ అధికారి రేణుక వివరణ....

కీసర ఔటర్ రింగు రోడ్డు వద్దనున్న హరిహర విల్లాస్ డెవలపర్స్ చెట్ల నరికివేతలపై ఫిర్యాదులు అందాయి. అనుమతుల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తాం. నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు.

# పాత తాండూరులోని సోమేశ్వర టెంపుల్ భూమి ప్రభుత్వ స్వాధీనం...

● అన్యాక్రాంతమైన భూమిని స్వాధీనం చేసుకున్న దేవాదాయ శాఖ అధికారులు





**తాండూరు, మేజర్ న్యూస్(నవంబర్ 01):** తాండూరు పట్టణంలోని పాత తాండూరులో గల సోమేశ్వర దేవాలయానికి సంబంధించిన దేవాదా య శాఖకు చెందిన భూమిని శనివారం నాడు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అన్యాక్రాంత మైన ఈ భూమి అర్చకులు ఆధీనంలో ఉండడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎట్టకేలకు అధికారులు రంగంలో దిగి స్వాధీనం చేసుకున్నారు.సర్వే నంబర్ 37 లో ఐదు ఎకరాల 37 గుంటల భూమి ఉన్నది గత కొన్ని నెలలు గా ఈ భూమి అన్యాక్రాంతంగా ఉండి అర్చకుల ఆధీనంలో ఉండేది, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు భూమి స్వాధీనం చేసుకున్నారు.ఈ భూమిలో వెనువెంటనే అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.ఈ భూమిలోకి ఎవరైనా ప్రవేశిస్తే చట్టరీత్యమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ భూమి విపుల బాగా ఖరీదైనదిగా చెప్పవచ్చు.ఈ భూమి స్వాధీన కార్యక్రమం లో దేవాదాయ శాఖ జిల్లా అధికారి ప్రణీత్,ఈఓలు శేఖర్ గౌడ్,శాంత్ కుమార్,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాభివృద్ధిపై మెలకువలు ఇచ్చిన వ్యవసాయ శాస్త్రవేత్తలు




**శామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్ 01)** క్షేత్ర దినోత్సవం లో భాగంగా శనివారం మేడ్చల్ జిల్లా అలియాబాద్ గ్రామంలో ముద్దం సంజీవ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాణ్యనమైన విత్తనం రైతన్నకు నేస్తం లో భాగం గా రైతులకి ఇచ్చిన ఎం టి యు 1010 ఫౌండేషన్ విత్తనం తీసుకున్న మండల రైతులకి సొంత విత్తన అభివృద్ధి లో తీసుకోవాల్సిన మెళకువలు తెలియచేసారు.ఇందులో జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ, అసిస్టెంట్ డైరెక్టర్ మేడ్చల్ వెంకట్ రామ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్,రవి, రైతులు జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తునికి భిక్షపతి,సుధాకర్ రెడ్డి,హరి శంకర్ గౌడ్,తునికి రమేష్,బండి రామ్ రెడ్డి,కుంట మల్లేష్ మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.



# సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

● పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 01)** ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 2005-26 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఇంటి యజమానులు ఇంటి పన్నులను చెల్లించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు తమ ఇంటి వార్షిక ట్యాక్స్‌ను సకాలంలో చెల్లించి పంచాయతికి సహకరించాలని కోరారు. గ్రామంలో నెలకొన్న పారిశు ధ్య సమస్యల పైన ప్రత్యేక దృష్టి సా రిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సత్వరమే పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బోల్ల భీమయ్య, బోల్ల కృష్ణయ్య, చిరుముల నరసింహులు, బోయిని అంజయ్య, సాయన్న, ఉప్పరి శంకరయ్య తదితరులు ఉన్నారు.

# యాలాల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి..



యాలాల ,మేజర్ న్యూస్ (నవంబర్ 01):తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వివిధ దరఖాస్తులను పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల గురించి శిక్షణలో భాగంగా పలు రికార్డ్ ల విషయాలు యాలాల తహసీల్దార్ వెంకటస్వామిని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని సిబ్బందికి సూచించారు.ఆయన వెంట ఆర్ఐ వేణు, సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

# కోర్టు కేసులపై అవగాహన కార్యక్రమం




చౌడాపూర్,మేజర్ న్యూస్( నవంబర్ 01):చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రాములమ్మ శేఖర్ ఆధ్వర్యంలో కోర్టు కేసుల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవాబుపేట ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ...గ్రామంలో జరిగే చిన్న చిన్న భూ వివాదాలు,కుటుంబ సమస్యలతో పోలీస్ స్టేషన్,కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు వృధా చేసుకోకుండా రాజి పరుచుకొని కలిసిమెలిసి ఉండాలని అన్నారు.రాజి మార్గమే రాజా మార్గమని గ్రామ ప్రజలకు సూచించారు.మహబూబ్ నగర్ జూనియర్ సివిల్ జడ్జ్ మునఫర్ హుస్సేన్ మాట్లాడుతూ..సామాన్య ప్రజలు ఆయా కేసులలో కోర్టు దాక వచ్చి నష్ట పోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మల్లారెడ్డి,గ్రామ పెద్దలు కృష్ణయ్య,శంకర్,జి చంద్రశేఖర్, అంజయ్య, చెన్నయ్య, విజయ్,శ్రీను, యాదగిరి, చెంచు వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి : కమిషనర్ వాణి

మహేశ్వరం,మేజర్ న్యూస్(నవంబరు 1) : ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన నిర్మాణ చేట్టని లబ్దిదారులకు ఇండ్ల నిర్మాణ పనులు తొందరగా ప్రారంభించాలని కమీషనర్ వాణి అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం క్రింద దేవేందర్ నగర్ కాలనీ రావిర్యాల , తుక్కుగూడ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయబడిన, లబ్దిదారులకు గృహా నిర్మాణాలను కమిషనర్ వాణి పర్యవేక్షించడం జరిగింది. పర్యవేక్షణలో దేవేందర్ నగర్ కాలనీలో గల లబ్దిదారుని ఇండ్లు నిర్మాణంకు సంబంధించి ముగ్గు పోసి గ్రౌడింగ్ పత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌమిక్ కుమార్ , మల్లేష్ , వార్డు అధికారులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# న్యూఢిల్లీలో భారతదేశ అతిపెద్ద విద్యాప్రదర్శన

### ఈ ప్రదర్శనకు ఆహ్వాన అందుకున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 01) : ఈనెల18 -20 మధ్యన జరిగే ఆసియాలోనే ప్రముఖమైన భారతదేశంలోని అతి పెద్ద సమీకృత విద్యా ప్రదర్శన ఢిల్లీలో ద్వారక లో యశోభూమి (ఐఐ సీసీ) ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఎక్స్ పో సెంటర్లో, డిడాక్ ఇండియా ఆధ్వర్యంలో జరగనుంది.

ఈ విద్యా ప్రదర్శనకు షాద్ నగర్ కు చెందిన రాజేంద్రనగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డికి ఆహ్వానము అందిందని తెలపడం జరిగింది అని ఒక ప్రకటనలో తెలిపాడు. దీనికి ప్రపంచంలోని అనేక దేశాల నుంచి, ఆయా విద్యాసంస్థలు వారి ప్రతినిధులను పంపిస్తాయి. అలాగే భారతదేశంలోని ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు హాజరవుతారు . ఇందులో అత్యధిక విద్యా ప్రమాణాలు తో బోధించే పరికరాలు, పద్ధతులు ,ఉత్పత్తులు మరియు విద్యా పరిష్కారాలు చూపే విధంగా ఈ ప్రదర్శన ఉంటుంది. ఇందులో అన్ని రకాల విద్యాసంస్థలకు, విద్యా అంశాలకు సంబంధించి ఆధునిక విద్యా విధానాలు మరియు సాంకేతికత సాయంతో బోధించే ప్రదర్శనలు ఉంటాయి. ఇవన్నీ కూడా ప్రపంచ దేశాల్లో, భారతదేశ విద్యాసంస్థల్లో, విద్యా ప్రమాణాల పెంపుకు ఉపయోగపడతాయి. దీని ద్వారా భారతదేశంలో ఎలాంటి విద్యాసంస్థల్లోనైనా అభిరుచి ఉంటే ప్రపంచ విద్యా ప్రమాణాలు అందుకోవాలి అనుకునే వారికి, ప్రపంచ తరగతి గదులను సమకూర్చుకోవడానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పరిష్కార మార్గాలు ఇక్కడ ప్రదర్శిస్తారు. నీతి అయోగ్, కేంద్ర విద్యా విభాగం లాంటి వాటి,వివిధ దేశాల సపోర్టుతో ప్రతి సంవత్సరం ఈ ప్రదర్శన ఉంటుంది. ఇందులో విద్యా ప్రదర్శనలు, కాన్ఫరెన్స్ లు, వర్క్ షాప్ లు కలిగి ఉంటుంది ఇలాంటి గొప్ప విద్యాసదస్సులో పాల్గొనే అవకాశం రావడం తన వృత్తిలో ఎంతో ప్రోత్సహాన్ని,ఆధునికతను అందిస్తుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తెలిపారు అలాగే కాన్ఫరెన్స్ లో అవకాశం వస్తే తెలంగాణ ఉన్నత విద్యలో వచ్చిన, వస్తున్న, రావాల్సిన మార్పుల గురించి ఆ జాతీయ స్థాయి వేదికలో వివరిస్తానని చెప్పారు.

## స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో నేడు జల్ సంచయ్ జెన్ బాగి దరీ సమావేశం





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:1): ఈ రోజు ఉదయం స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్ లు, పిల్డ్ అసిస్టెంట్ ల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ ము లో బాగంగా జాల్ సంచాయ్ జెన్ బాగిధార్ అనే కార్యక్రమం జరిగింది అని ఆయన అన్నారు. ఆయా గ్రామాల కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్ లు గ్రామపంచాయతీ లకు నిర్దేశించిన పనులను ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ పనులు కచ్చితంగా చేయాల్సిందిగా సూచించడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీ కి 10 మ్యాజిక్ సోపిట్ లు, కమ్యూనిటీ సోపిటులు,10 డ్రైనెడ్ సోక్పెట్లు, 10. బోర్ వెల్ రీచార్జ్ పాయింట్లు, అలాగే ఫామ్ పాంట్స్ రూపు టాప్ స్ట్రక్చర్స్ లను నిర్మించాలని దిశానిర్దేశం చేశానని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్న ప్రతి లబ్ధిదారలను కలసి వారికి ఏమైనా ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకొని వాటిని వెంబడే పరిష్కరించాలని ఆయన సూచించారు. అవెన్యూ ప్లాంటేషన్ కమ్యూనిటీ ప్లాంటేషన లు, ఇన్స్టిట్యూ శన ల్ ప్లంటేషనల్ మొదలగు వాటిని వెంబడే పరిష్కరించాలని ఆయన సూచించారు. మరియు మొక్కల సంరక్షణ చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి హన్మంతు రెడ్డి, ఏ పి ఓ. ఇంచార్జ్ నర్సింగ రావు, ఈ సి. లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ "వెల్‌నెస్ ఫ్యామిలీ కార్డ్" ప్రారంభం - ఆరోగ్యకరమైన జీవితానికి స్మార్ట్ ఎంపిక

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లో ప్రముఖ డయాగ్నస్టిక్ నెట్‌వర్క్‌లలో ఒకటైన స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ శనివారం హైదరాబాద్
జూబ్లీహిల్స్ బ్రాంచ్‌లో "వెల్‌నెస్ ఫ్యామిలీ కార్డ్ ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రజల్లో ప్రివెంటివ్ హెల్త్ కేర్ (నిరోధాత్మక ఆరోగ్య సంరక్షణ) పట్ల అవగాహన పెంచి, నాణ్యమైన డయాగ్నస్టిక్ సేవలను తక్కువ ఖర్చుతో అందించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నటుడు అలీ, ప్రత్యేక అతిథిగా మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మాదాల రవి హాజరయ్యారు. వెల్‌నెస్ ఫ్యామిలీ కార్డ్ ద్వారా కస్టమర్లు అనేక రకాల ప్రయోజనాలను పొందగలరు. ల్యాబ్ డయాగ్నస్టిక్స్, సిటీ , ఎం ఆర్ ఐస్కాన్లు, క్యాన్సర్ %డ% ట్యూమర్ మార్కర్ టెస్టులపై 25% తగ్గింపు, ఎలక్ట్రోడయాగ్నస్టిక్ సేవలపై 15%, హెల్త్ చెక్-అప్ ప్యాకేజీలపై 10% తగ్గింపు లభిస్తుంది. ఈ అన్ని ప్రయోజనాలు కేవలం రూ. 200 ఒక్కసారిగా చెల్లించి
జీవితకాలం చెల్లుబాటు అయ్యేలా అందుబాటులో ఉంటాయి. ఈ సందర్భంలో అలీ మాట్లాడుతూ ..."ఇప్పటి జీవనశైలిలో వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయి. సమయానికి నిర్ధారణ చాలా ముఖ్యమైనవి. స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ వెల్‌నెస్ ఫ్యామిలీ కార్డ్ కేవలం డిస్కౌంట్ కార్డ్ మాత్రమే కాదు, ఇది ప్రజల్లో ముందస్తు జాగ్రత్తల పట్ల చైతన్యం కలిగించే గొప్ప ప్రయత్నం. ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్య సాక్షర సమాజ నిర్మాణానికి దోహదం చేస్తాయి అన్నారు. డాక్టర్ మాదాల రవి మాట్లాడుతూ.. "ఆరోగ్య సేవలు ప్రత్యేకులకు

## బీసీ రిజర్వేషన్ల కోసం 24గంటల దీక్ష!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః షెడ్యూల్ 9 ద్వారా 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం దీక్షలకు పిలుపునిచ్చింది. దీన్లో భాగంగా తొలి ఉద్యమంగా ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద 24గంటల దీక్షను బీసీ నేత ఎర్ర సత్యనారాయణ ప్రారంభించారు. దీక్షలో కూర్చున్నారు. బీసీల జనాభాదామాషా ప్రకారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేసారు. బీసీ నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్ సత్యనారాయణ దీక్షకు సంఘీభావం తెలిపారు. పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రంలో 60శాతం బీసీలు ఉన్నా బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అగ్రవర్ణనేతలు అడ్డుకుంటున్నారని జాజుల ఆరోపించారు. కోర్టులు, చట్టాలు బీసీలకు అనుకూలమైన తీర్పులు ఇవ్వడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై తాడో పేడో తేల్చుకునే సమయమిదేనని అన్నారు. హైకోర్టులో న్యాయం జరుగుతుందని భావించినా ఆశ నిరాశగా మిగిలిపోయిందన్నారు. రెడ్డి నేతల్లో కొందరు బీసీల హక్కుల సాధనను అడ్డుకుంటున్నారని , వారే బీసీలకు రాజకీయ శత్రువులని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుపెట్టుకుని అగ్రకులాల వారిని, రెడ్లను ఏ బీసీ నేత దూషించడం లేదని జాజుల పేర్కొన్నారు. బీసీ ఉద్యమాల్లో బీసీలు పాల్గొనాలని కోరారు. బీసీ బంద్ వల్ల తెలంగాణ వాదం ,భావంజాలం పల్లె పల్లెకు చేరిందన్నారు. బీసీ రిజర్వేషన్లును కేంద్రాన్ని అడగాల్సిన వారిపై, రిజర్వేషన్లను ఇవ్వాల్సిన కేంద్రంపై ప్రజలు ఒత్తిడి తేవాలని జాజుల పేర్కొన్నారు. జైహింద్‌గౌడ్, దుర్గాగౌడ్, సంతోష్ తదితర బీసీ నేతలు పేర్కొన్నారు. జూబ్లీ హిల్స్ శాసన సభ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని పలువురు బీసీ నేతలు పిలుపు నివ్వడం విశేషం!

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రాచర్ల



యాచారం,మేజర్ న్యూస్( నవంబర్ 1): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం శనివారం రెహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించినట్లు యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలతో జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్నట్లు, అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించామని, నవంబర్ 11 జూబ్లీహిల్స్ ప్రజలు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ నాయకుడు మూడేడ్ల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంది వనపర్తి పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎన్నిక



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 1 ): మండల పరిధిలోని నంది వనపర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. పాఠశాల కౌన్సిల్ ఎన్నిక ప్రక్రియ అనుసరించి విద్యార్థులు తమకు కావాల్సిన నాయకున్ని ఓటు హక్కు ద్వారా నియమించుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వాహకులు ఎన్ శ్రీలత, ఎం పద్మ లత, ఎం శాంత కుమారి నిర్వహించి, ఫలితాలను వెల్లడించారు. హెడ్ బాయ్ గా మాస్టర్ ఏ సిద్ధార్థ, హెడ్ గర్ల్స్ గా మాస్టర్ జపాల అఖిల ఎన్నికైనట్లు తెలిపారు. గెలుపొందిన ఈ ఇద్దరు విద్యార్థులు తొమ్మిదవ తరగతి చదువుతున్నారని వివరించారు. అనంతరం విజయం సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ...తమ విధానాలను, లక్ష్యాలను గౌరవించి, తమకు ఓటు వేసి తమను ఎన్నుకున్నందుకు విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వాగ్దానం చేసిన లక్ష్యాలను నెరవేరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ నాయక్, వెంకటేశం, రమేష్, వెంకటరెడ్డి, పి ఈ టి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా అన్నకూట్ ప్రసాద కార్యక్రమం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అన్నకూట్ ప్రసాద మహోత్సవం అగర్వాల్ సమాజ్ హాల్‌లో ఘనంగా జరిగింది. శాఖ సభ్యులందరూ పూర్తి ఉత్సాహంతో, భక్తి శ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. శ్యామ్ బాబా, మహారాజా అగ్రసేన్ జీకి భోగ్ సమర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. అగ్రవంశీ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించిన విజయవంతమైన రెండో కార్యక్రమం . ఇదే నెల 5వ తేదీన సుందరకాండ పారాయణం నిర్వహించారు. కొత్త శాఖ అయినప్పటికీ, ఒకే నెలలో రెండు విజయ వంతమైన కార్యక్రమాలను నిర్వహించడం శాఖకు గర్వకారణం. శాఖాధికారుల అంకితభావానికి, అద్భుతమైన ఏర్పాట్లకు సభ్యులందరూ అభినందనలు తెలిపారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణకు చెందిన అనిరుధ్‌జీ గుప్తా, అధ్యక్షులు వికాస్‌జీ కేషన్, కార్యదర్శి సీమా జైన్, సంయుక్త కార్యదర్శి ఆచల్‌జీ గుప్తా, కోశాధికారి మనీష్‌జీ అగర్వాల్, మాజీ అధ్యక్షులురాజేష్ కుమార్ అగర్వాల్, అధ్యక్షులు %-% ఆత్మ గౌరవ్ భవన్ అతిథులందరూ కార్యక్రమంలో పాల్గొని అన్నకూట్ ప్రసాదాన్ని స్వీకరించి, ఆశీస్సులు పొందారు.

# సాతప్ప కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

- విధి కుక్కల దాడిలో **50** మేకలు మృతి చెందడం బాదకరం
- సాతప్ప కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన ... ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



ఆర్థిక సహాయం అందచేస్తున్న మనోహర్‌రెడ్డి, ఐలయ్య

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ **31**)ః

విధి కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందిన సాతప్ప కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో వీధి కుక్కల దాడిలో గొర్రెలు, మేకలు మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మనోహం రెడ్డితో పాటు పలువురు పరమార్శించారు. జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యుల తో అడిగి తెలసుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ఫోన్ ద్వార సమాచారం అందచేశారు. సాతప్ప కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.25వేలు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, రూ.10వేలు ప్రభుత్వ చీఫ్ విఫ్ బీర్ల ఐలయ్యలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి కుక్కల దాడిలో 50 గొర్రెలు, మేకలు మృతి చెందడం భాద కరమన్నారు.త్వరలో కురుమ సంఘం తరపున మరో రూ.50వేలు ఆర్థిక సహాయం అందించే విధంగా చుస్తామని ప్రభుత్వ విఫ్ ఐలయ్య హమి ఇచ్చారు. జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మాట్లాడి విషయాన్ని తెలియచేశారు. ప్రభుత్వ పరంగా అదుకోవాలన్నారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. విధి కుక్కల దాడిలో ఇక ముందు జాగ్రతలు పాటించాలన్నారు. జిల్లాలో విధి కుక్కల దాడులు అధికంగా అవుతున్నాయని, ఆలా జరుగకుండా చుడాలని పలువురు గ్రామస్థులు తెలియచేవారు. వారితో పాటు పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుసుదన్‌రెడ్డి, తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, కోటపల్లి ఏఎంసీ చైర్మన్ ఆంజయ్య, స్థానికి నాయకులు, గ్రామస్థులు, అధికారులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల కందనెల్లిలో కుక్కల దాడిల్లో మేకలు నష్టపోయిన బాదితులతో మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి, ఐలయ్య

# చెరువులు మనకు వరం : ఈటల రాజేందర్

- షామీర్‌పేట్ చెరువులో చేపపిల్లల విడుదల కార్యక్రమం ఘనంగా..



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట, మేజర్ న్యూస్, (నవంబర్ 1):

మత్స్యకారుల సంక్షేమం, చెరువుల సంరక్షణ, చేపల పెంపకం అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్య అంశమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. శనివారం జిల్లాలోని షామీర్‌పేట్ పెద్ద చెరువులో చేపపిల్లల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లల జార విడత కార్యక్రమంను ఘనంగా ప్రారంభించారు .

ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ,... గతంలో కాంట్రాక్టర్ల ఆధిపత్యం కారణంగా మత్స్యకారులు కూలీలుగా పనిచేసేవారని ఈటల గుర్తు చేశారు.

“తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక చెరువుల మీద అధికారం మత్స్యకారులకే కల్పించాం. వారు పట్టిన చేపలను తామే అమ్ముకునే హక్కు పొందారు. చేప పిల్లలు, ఫీడ్, ట్రాన్స్‌పోర్ట్ వాహనాల వరకు సమగ్ర ప్రణాళిక రూపొందించాం. ప్రజలకు ఉపయోగపడే పథకాలు ఏ ప్రభుత్వం వచ్చినా కొనసాగించాలి,” అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

**15 రోజులలోపు చేప పిల్లల విడుదల పూర్తి చేస్తాం:**

జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుకీర్తన మాట్లాడుతూ, “షామీర్‌పేట్ చెరువులో చేపల సామర్థ్యం సుమారు 7.20 లక్షలు. శనివారం రోజు 2.83 లక్షల చేప పిల్లలను వదిలాం. మిగిలిన చేప పిల్లలను వారం రోజుల్లోపు చెరువులో విడిచేస్తాం,” అని తెలిపారు.



అలాగే, జిల్లాలో మొత్తం 233 చెరువులు, 82 మత్స్య సహకార సంఘాలు, 3,738 మంది సభ్యులు ఉన్నారని వివరించారు.

“ఈ సంవత్సరం జిల్లాలో 68.05 లక్షల చేప పిల్లలను వదిలేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ప్రక్రియను 15 రోజుల్లోపు పూర్తి చేస్తాం,” అని సుకీర్తన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, డీఎఫ్సిఎస్ అధ్యక్షుడు మన్నె రాజు, డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ సుకీర్తి, వైస్ ప్రెసిడెంట్ మోహన్ కృష్ణ, డైరెక్టర్ ఎం. వెంకటేష్, పి. దేవేందర్, రాము, ఎఫ్‌సీఎస్ షామీర్‌పేట్ అధ్యక్షుడు రాజు, డిఎఫ్ఓ శ్రీకాంత్, బీజేపీ రూరల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, సుధర్శన్, మాజీ మండల అధ్యక్షుడు బొట్టు యాదగిరి, గుండ్లపోచంపల్లి మాజీ కౌన్సిలర్ మల్కార్జున ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 1):**

అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం అండగా ఉంటుందని కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన కొత్తూర్ చిన్నప్పకు రూ.90వేలు, గండి మల్కప్పకు రూ.31వేలు సీఎం సహాయ నిధి చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసప్ప, జనార్ధన్, లక్ష్మప్ప, నరేందర్, సయ్యద్ పాష, మహేశ్, అంజిలయ్యగౌడ్, సాయిలు, శివ, నర్సిములు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నవంబర్ 3న

- సమస్యల పరిష్కారానికి వినియోగదారులు హాజరుకావాలి : ఏడీఈ రాజమల్లేష్ సూచన



**మేడ్చల్ మేజర్ న్యూస్, నవంబర్, 1:** మేడ్చల్ సబ్ డివిజన్ కార్యాలయంలో నవంబర్ 3న విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించనున్నట్లు ఏడీఈ రాజమల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యుత్ వినియోగదారులు తమ సేవలకు సంబంధించిన ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే సబ్ డివిజన్ కార్యాలయం (మేడ్చల్ చెక్‌పోస్ట్)కు విచ్చేసి తెలియజేయవచ్చని ఆయన పేర్కొన్నారు. వినియోగదారుల నుంచి అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాజమల్లేష్ స్పష్టం చేశారు. విద్యుత్ సేవల మెరుగుదలకు ఇది మంచి అవకాశం కావడంతో వినియోగదారులందరూ ఈ దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్‌ను పరమార్శించిన ... ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి



మన్‌సాన్‌పల్లి గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ **01**)ః

పెద్దేముల్ మండల మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన ముడావత్ శ్రీనివాస్ మూడు రోజుల క్రితం తాండూరు -హైద్రాబాద్ ప్రధాన రహదారిపై మన్‌సాన్‌పల్లి గేటు వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి హైద్రాబాద్ యశోధ ఆసుపత్రికలో చికిత్స పోందుతున్నాడు. ఈ విషయాన్ని తెలసుకున్న ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్లి పరమార్శించారు. సంఘటనపై కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో అడిగి విషయాన్ని తెలసుకున్నాడు. శ్రీనివాస్‌కు మెరుగైన వైధ్యం అందచేయాలని వైధ్యులకు సూచించాడు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు. త్వరలో ముడావత్ శ్రీనివాస్ కోలు కుంటారని తెలియచేశారు. వారితో పాటు మన్‌సాన్‌పల్లి మాజీ సర్పంచ్ మాణ్యానాయక్ , వృర్ధ శ్రీనివాస్, ముడావత్ రాజు, ముడావత్ నరేష్, భాస్కర్ లక్ష్మన్, బానోత్ శ్రీనివాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బ్రెస్ట్ ఇమేజింగ్ & ఇంటర్వెన్షన్స్ పై లైవ్ ట్రైనింగ్ వర్క్‌షాప్

- బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌లో ఘనంగా



**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్,1):** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిల్వర్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా, హాస్పిటల్‌లోని రేడియాలజీ మరియు ఇమేజింగ్ విభాగం ఆధ్వర్యంలో “బ్రెస్ట్ ఇమేజింగ్ ఇంటర్వెన్షన్స్” అనే అంశంపై నేడు రోజంతా లైవ్ ట్రైనింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఉదయం నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో డా. జె. జగన్ మోహన్ రెడ్డి, అధ్యక్షుడు, ఇండియన్ రేడియాలజికల్ ఇమేజింగ్ అసోసియేషన్, తెలంగాణా చాప్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వీరయ్య కొప్పుల (విభాగాధిపతి మరియు చీఫ్, రేడియాలజీ ఇమేజింగ్ విభాగం, డా. కల్పనా రఘునాద్ (అసోసియేట్ డైరెక్టర్ అకడమిక్స్, మరియు డా. ఫణి కోటేశ్వరరావు (మెడికల్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి డా. జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, “బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు తమ అనుభవాన్ని, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకునే వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయం. ఇటువంటి వర్క్‌షాప్‌లు రేడియాలజీ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం పెంపుతో పాటు వైద్య సేవల నాణ్యతను మెరుగుపరుస్తాయి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా నలుమూలల నుండి సుమారు 100 మందికి పైగా రేడియాలజీ వైద్యులు, రేడియాలజీ విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందారు.

# అక్రమ పోస్టింగ్‌పై విచారణ జరపాలి

## సేవ్ టీచర్స్ సంఘం నేతల డిమాండ్



జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న సేవ్ టీచర్స్ సంఘం నాయకులు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 01) : జిల్లా విద్యాశాఖలో జరిగిన 317 అక్రమ పోస్టింగ్‌పై విచారణ జరపాలని సేవ టీచర్స్ సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల కేటాయింపులో అనేక అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో సంబంధం లేని నల్లగొండ, యాదాద్రి, మంచిర్యాల, వంటి అనేక జిల్లాల నుంచి 317 జీవో పేరుతో అక్రమ బదిలీలు జరిగాయని ఆరోపించారు. పదోన్నతుల జాబితా తప్పుల తడకగా తయారు చేసి అనర్హులకు పదోన్నతులు ఇచ్చారని ఆరోపించారు. అదనపు కలెక్టర్‌కు వినతి చేసిన వారిలో సేవ్ టీచర్స్ సంఘం ప్రతినిధులు బొడ్డు రవి, బత్తుల మధుకర్, తలారి సురేష్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, విజయందర్ తదతరులు పాల్గొన్నారు.



# తాండూరు టౌన్‌లో దద్దరిల్లిన బీసీల ధర్నా ర్యాలీ ...

- ఫీజుల బకాయిలపై రాజకీయాలు ఆపండి
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఏమిటీ
- ఫీజు రియాంబర్స్మెంట్స్ విడుదల చేయాలి
- జాతీయ బీసీ సంఘం నేత రాజ్ కుమార్ వెల్లడి





తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 01): రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రమాదంలో పడుతోందని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద విద్యార్థులతో కలిసి శనివారం నాడు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.... 1994 నుండి 2008 వరకు బహుజన పేద విద్యార్థులకు ఉన్నత విద్య పూర్తిగా ఉచితంగా అందించాలని ఆర్.కృష్ణయ్య చేసిన నిరంతర ఉద్యమ ఫలితంగానే, 2008లో అప్పటి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

కానీ ప్రస్తుతం, గత ప్రభుత్వం మరియు ఇప్పటి ప్రభుత్వం రెండూ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులలో ఆలస్యం చేయడం వల్ల లక్షలాది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని రాజ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు చెందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ %౮% స్కాలర్‌షిప్ బకాయిల విడుదలలో జరుగుతున్న అనవసర ఆలస్యం కారణంగా కళాశాలలు ఒత్తిడి పెంచుతున్నాయి. ఫీజులు చెల్లించలేనందున వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, విద్యార్థుల భవిష్యత్తుతో ఎట్టి పరిస్థితుల్లోనూ చెలగాటం ఆపాలని,ప్రభుత్వం తక్షణమే బకాయిలను విడుదల చేయాలి అని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

ఈ ధర్నా రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కార్యదర్శులు అనిత, మంజుల, నరసమ్మ, విజయలక్ష్మి, వీరమని,యాలాల్ మండల అధ్యక్షుడు చెన్నారం లక్ష్మణ చారి, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ నాయకులు అబ్బనీ బసయ్య,బీసీ సంఘం యువ నాయకులు రమేష్, పరమేష్, యాసర్, మధుసూదన్, కార్తీక్, కిరణ్, వినయ్ మరియు ధర్నాలో బీసీ నాయకులు, విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాసంస్థలను తరలించొద్దు

## జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 1): మెడికల్ కళాశాల, గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని నిరసన తెలిపారు. జేఏసీ ఆధ్వర్యంలో గత 20 రోజులుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. నిరసనకు బీఆర్ఎస్ నాయకురాలు నర్మదా కిష్టప్ప, డాక్టర్ కన్నోజు వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు, బుస్స చంద్రయ్య, నర్మదా కిష్టప్ప మాట్లాడుతూ విద్యాసంస్థల తరలింపు నిర్ణయం సరైంది కాదన్నారు. అభివృద్ధికి నోచుకోని కొడంగల్ ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు విద్యాసంస్థల తరలింపుతో నిరాశకు గురవుతున్నారన్నారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, భీమరాజు, మాసాని వెంకటయ్య, సూర్యనాయక్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న సెంటర్ లైట్స్ తొలగించాలి



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవబరు 01): మహేశ్వరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్ పోల్స్ తగిన విధంగా అమర్చకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాయలంలో బీజేపీ నాయకలు సెంటర్ లైట్స్‌ను తొలగించాలని ఎంపీడీవో శైలజరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిబంధనలకు విరుద్ధంగా పోల్స్ రహదారి మధ్యలో అమర్చడంతో రాత్రి వేళల్లో దృష్టి మందగించి పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో పలువురు కారు ప్రయాణికులు ప్రమాదంలో గాయపడగా, ఒకరిద్దరికి కాలు విరగడం జరిగినట్లు , కొన్ని ప్రభుత్వ వాహనాలు కూడా ఈ సెంటర్ పోల్స్ కారణంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరంగా మారిన సెంటర్ లైటింగ్ పోల్స్‌ను రహదారి సైడ్‌కు మార్చాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ రహదారి ద్వారా రోజువారీ వందలాది వాహనాలు ప్రయాణిస్తుండగా, ఇలాంటి నిర్లక్ష్య వ్యవస్థాపన ప్రాణాలకు ముప్పుగా మారిందని వారు పేర్కొన్నారు. ఈ విషయం పై వెంటనే సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు, ప్రభుత్వం ముందుకు రావాలని బీజేపీ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మోతే యాదయ్య, సందుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్హాశాంతివనం సమగ్ర వివరాలు కోరుతూ మాజీ ఎమ్మెల్యే ఆర్‌టిఐ దాఖలు



కన్హాశాంతి వనం భూముల వివరాలపై మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే



థహసీల్దార్‌కు మాజీ ఎమ్మెల్యే చేసిన ఆర్‌టిఐ దరకాస్తు ప్రతి

నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): నందిగామ మండలం చేగూర్ రెవెన్యూ శివారు పరిధిలోని కన్హాశాంతి వనం నిర్మాణానికి సంబంధించిన సమగ్ర వివరాలు అందజేయాలని కోరుతూ తెలంగాణ తెలుగుదేశంపార్టీ నేత, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు శనివారం సమాచార హక్కు చట్టం ద్వారా దరకాస్తు చేశారు. ఈమేరకు కన్హాశాంతి వనం నిర్మించిన భూముల్లో కొంతమేర గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదలకు పంచిన భూములు ఉన్నాయని, అదేవిధంగా గైర్హాన్ భూముల్లో రహదారులు, స్మశానవాటిక నిర్మించినట్లు స్థానికులు తనదృష్టికి తేవడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే ఆ దరకాస్తులో పేర్కొన్నారు. గతంలో పేదలకు పంపిణీ చేసిన భూముల్లో కన్హాశాంతి వనం నిర్మాణం, ఆక్రమణలు జరిగినట్లు అనుమానం ఉన్నందున సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం కన్హాశాంతి వనం ఏర్పాటుచేసిన భూములకు సంబంధించి సమగ్ర వివరాలను ధృవీకరించి అందజేయాలని మాజీ ఎమ్మెల్యే బక్కనీ తహసీల్దార్‌కు ఇచ్చిన దరకాస్తులో కోరారు.

# మరమ్మతులకు నోచుకోని చెక్ డ్యామ్

- వృధాగా పోతున్న నీరు - పట్టించుకోని అధికారులు



శామీర్ పేట,మేజర్ న్యూస్,(నవంబర్ 01): మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి గ్రామ పరిధిలోని దుబ్బకోలు వద్ద గల చెక్ డ్యాం మరమ్మతులు చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. గత ఏడాది నుంచి చెక్ డ్యామ్ మరమ్మత్ కోసం అధికారులకు దరఖాస్తు చేస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని వర్షాలకు చెక్ డ్యామ్ పూర్తిగా తెగిపోయి నీరు వృధాగా వెళుతున్నందున మరమ్మతు పనులు చేసి నీటిని ఆపటానికి తగు చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెక్ డ్యాము మరమ్మతు చేసేలా చూడాలని ఉద్దెమర్రి రైతు పరస్పర సహకార సంఘం అధ్యక్షులు అంజనేయులు, పలువురు రైతులు కోరారు.

## జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

# మౌలిక సదుపాయాలు కల్పించాలి...

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 01):** జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ధారూర్ జాతర కు సంబంధించి ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...దారూర్ జాతర నవంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని దానికి అనుగుణంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 24 గంటలు సంబంధిత శాఖలు అధికారులు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన



సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. త్రాగు నీటి, విద్యుత్తు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. జాతరకు చాలా మంది ముఖ్యులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ బందోబస్తుకు సిబ్బందిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. జాతరలో సంబంధిత సౌకర్యాలను సూచించే విధంగా బోర్డు లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, పంచాయతీరాజ్ ఉమేష్, ఎంపీడీవో నరసింహులు, జాతర నిర్వాహక కార్యవర్గ సభ్యులు సంజయ్ కుమార్, డి.రాజు, కె.మార్క్, ఎం.శైలాస్ లతో పాటు పోలీస్, అబ్కారీ, ఆరోగ్య, అగ్నిమాపక, అధికారులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధి కోసమే పెరటి కోళ్ల పంపిణీ



**మహిళా సంఘాల సభ్యులకు పేరటి కోళ్ల పంపిణీ చేస్తున్న దృశ్యం**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 01):** మహిళలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులకి ఊర కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకొని వివిధ ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళా సంఘాల ప్రగతికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సంఘాల ద్వారా రుణాలు తీసుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంతోష, మండల మహిళా సమాఖ్య కోశాధికారి శ్రీలత, శ్రీ రామలింగేశ్వర సిరిధాన్యాల ఉత్పత్తిదారుల సంఘం చైర్పర్సన్ శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపిటిసి ఆనందం, మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు చింతకాయల జంగయ్య, పిరంపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క నరసింహులు, రమేష్ గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, సీసీలు, వివో ఏలు పాల్గొన్నారు.

# మోమిన్ పేట్ పిఎసిఎస్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



మోమిన్ పెట్, మేజర్ న్యూస్ (నవంబర్ 01): శనివారం మోమిన్ పెట్ మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో తెలంగాణ మార్క్ఫెడ్ ద్వార మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ కే.నాగార్జున, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి ,మోమిన్ పెట్ పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినట్లుగా, ఈ సీజన్‌లో మొక్కజొన్న పంటకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) క్వింటాల్‌కు రూ. 2400/-ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను ఎండబెట్టి, శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.

రైతులు కనీస మద్దతు ధర పొందేందుకు తమ పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఎం ఏ ఓ / ఏఇ ఓ ధృవీకరణ పత్రం తీసుకురావాలని సంఘ చైర్మన్ మరియు సెక్రటరీ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, సీఈఓ శేఖర్ ,పిఎసిఎస్ డైరెక్టర్స్, సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## రైస్ మిల్లర్ల వద్ద ఉన్న సిఎంఆర్‌ను

# ఈ నెల 12 లోపు అందజేయాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 01):రైస్ మిల్లర్ల వద్ద ఉన్న సిఎంఆర్ ను నవంబర్ 12 లోపు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఖరీఫ్‌కు సంబంధించిన సీఎంఆర్, బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైస్ మిల్లర్లు అందరూ బ్యాంకు గ్యారంటీ లతో పాటు అగ్రిమెంట్లను అందజేయాలన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఖరీఫ్ సీఎంఆర్‌ను నవంబర్ 12 లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో ధాన్యం అంచనాలకు అనుగుణంగా మిల్లర్లు సిద్ధంగా ఉండాలని అందుకు అనుగుణంగా ఏర్పాట్లు సమకూర్చుకోవాలని తెలిపారు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త, బాదాం శ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లు, పౌరసరఫరాల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో 108 కలశములతో అభిషేకం....



**సాయిఐశ్వర్య కాలనీ శ్రీ అభయాంజనేయస్వామి**

**మేడిపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 01):** పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్ పర్వతాపూర్ సాయిఐశ్వర్య కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చతుర్ధ వార్షికోత్సవం,కార్తీకమాస మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం 108 కలశములతో అభయాంజనేయ స్వామి దేవాలయంలో కలశస్థాపన ఆవాహనం అనంతరం స్వామివారికి కాలనీవాసులు 108 కలశములతో పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కార్తీక మాసం అత్యంత పవిత్రమైనదని ఈ మాసంలో శివ కేశవులకు భేదంలేకుండా పూజలను నిర్వహిస్తారని. ఈ మాసంలో దీపారాధన మరియు అభిషేకములు, వ్రతములు, దీక్షలకు చాలాప్రత్యేకమైన మాసమని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటీసభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



**దేవాలయంలో కలశ పూజలో పాల్గొన్న కాలనీవాసులు.**

# సాకేత్ బిల్డర్ అక్రమాలకు వ్యతిరేకంగా విల్లా యజమానుల ధర్నా..

## • మోసపోయినామని, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్

**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్ 1):** సాకేత్ బిల్డర్స్ అక్రమాలకు వ్యతిరేకంగా సాకేత్ భూసత్వ విల్లాల యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సచివాలయం వద్ద ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. విల్లా యజమానులు మాట్లాడుతూ, "సాకేత్ బిల్డర్ చెప్పిన మాయమాటలకు మోసపోయాం. ప్రాజెక్టు ప్రారంభమై 14 ఏళ్లు గడిచినా, ఇప్పటికీ ప్రాథమిక సౌకర్యాలు అందించడం జరగలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండిఏ నిబంధనలకు విరుద్ధంగా ఒక్క సౌకర్యం కూడా అమలు కాలేదని ఆరోపించారు."ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన గడువు 2022 జూన్‌కి ముగిసినా ఇప్పటికీ పనులు పూర్తికాలేదు. క్లబ్ హౌస్, బీటీ రోడ్లు, ప్రహరీ గోడలు, పార్కులు వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం" అని తెలిపారు. సాకేత్ బిల్డర్‌ను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తూ యజమానులను వేధిస్తున్నారని వారు ఆరోపించారు. బ్రోచర్లలో పేర్కొన్న సౌకర్యాలు అందించాలని, తప్పుడు కేసులు నమోదు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు.విల్లా యజమానులు మరింతగా తెలిపారు: "ప్రాజెక్టు సమయంలో 22 విల్లాలు మార్ట్‌గేజ్ చేయబడ్డాయి. కానీ పనులు పూర్తికాకముందే వాటిలో 19 విల్లాలను రిలీజ్ చేసుకోవడంపై అనుమానాలు ఉన్నాయి. దీనిపై అధికార యంత్రాంగం విచారణ జరపాలి" అని కోరారు.




ఈ కార్యక్రమంలో సాకేత్ భూసత్వ విల్లాల యజమానులు ప్రదీప్ కుమార్, కృష్ణారెడ్డి, పి. సతీష్, వెంకటేశ్వర్లు, సాయికుమార్, సురేష్ అరుణాచలం, సురేష్ కంచర్ల, రామ్ కిషోర్, సుందర్, రాజు, హేమంత్, రవి, చంద్రకాంత్, ఉష, డాక్టర్ అనురాధ, సవిత, స్వప్న, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కోసం విహారి హోమ్స్ వాసుల ఆవేదన

## పన్నులు చెల్లించి కూడా సదుపాయాలు లేవు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 01) :** తమ కాలనీలో మౌలిక వసతుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విహారి హోమ్స్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను సంప్రదించినా ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ ఇస్మాయిల్ ఖాన్ గూడ పరిధిలోని విహారి హోమ్స్ కాలనీ అధ్యక్షుడు కొక్కు ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ గారిని కలిసినా ఫలితం లేకపోయిందని వాపోయారు. కాలనీలో 310 కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరిలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు, పదవీవిరమణ పొందినవారని తెలిపారు. రహదారులు గుంతలమయమై వర్షాకాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపై మురుగు నీరు చేరుతోందని పేర్కొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు కాలనీ సమస్యలను పట్టించుకోవడం లేదని, కుక్కల బెడద తీవ్రమైందని, దీనిపై కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని వాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పి.నర్సయ్య, బాలరాజ్, దయా సింగ్, బిక్షపతి, సుబ్రమణ్యం, నాయుడు, వెంకటేష్, రవీందర్, మోహన్ చారీ, బాబురావు, విజయ్ కుమార్, ఇతర కాలనీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దన్నమడుగుతుండాల్లో...

## • రూ.2లక్షల ఎంపీ నిధులతో తాగునీటి బోరు • ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డికి అభినందనలు తెలపిన తండా వాసులు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 31)ః** పెద్దేముల్ మండల సిద్దన్న మడుగుతండాల్లో శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ అధ్వర్యంలో రూ.2లక్షల ఎంపీ నిధులతో తాగునీటి బోరు వేశారు. సిద్దన్నమడుగు తండా వాసులు గత కొంత కాలం నుండి తాగునీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని అధికారులకు, పాలకులకు చెప్పిన లాభం లేకుండా పోవడంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పరి రమేష్ కుమార్ చేవేళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఎంపీ స్పందించి రూ.2లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో తండా వాసులు శనివారం బోరు వేయించారు. ఎంతో కాలంగా బోరులో నీరు రావడంతో తండా వాసుల ఆనందాలు ఆంతులేకుండా పోయాయి.ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డికిని మరువలేమని పలువురు తండా వాసులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ రవికుమార్, రాథోడ్ విజయ్, దిగంబర్, దుంగురు నాయక్, నారాయణ, శంకర్, రెడ్యా,ధన్‌సింగ్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు. బోరుతో పాటు మోటార్ బిగించడం జరుగుతుందని రవికుమార్ తెలియచేవాడు.

# ప్రతి ఉద్యోగి ప్రజలకు పారదర్శకత పాలన అందించాలి...

## • పీర్జాదిగూడ నగర కమిషనర్ ఎస్‌విఎన్ త్రిలేశ్వర్ రావు
## • పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్-2025




**మేడిపల్లి,మేజర్ న్యూస్ (నవంబర్ 01):** ప్రభుత్వం చేపట్టిన పథకాలతో పాటు ప్రజలకు అవసరమైన సేవలను నిజాయితీ నిబద్ధతతో ప్రతి ఉద్యోగి పారదర్శక పాలన అందించాలని నగర కమిషనర్ ఎస్‌విఎన్ త్రిలేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో విజిలెన్స్ అవేర్నెస్ వీక్–2025 ను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గత నెల అక్టోబర్ 27వ తేదీ నుండి మొదలై నవంబర్ 02 తేదీ వరకు జరిగే విజిలెన్స్ వీక్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.దేశవ్యాప్తంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయాకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభా శంకర్, డిఈ సాయినాథ్ గౌడ్, మేనేజర్ క్రాంతి కుమార్, ఆర్వో కిషోర్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, జేఎఓ సుమలత కార్యాలయ సిబ్బంది వార్డు అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్....



**దౌల్తాబాద్,మేజర్ న్యూస్(నవంబర్ 01):** మండలంలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి హర్ష వర్ధన్ కుమ్మరి హన్మంత్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ....సీఎం సహా నిధి పేదలకు వరం అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ డీలర్ వెంకటప్ప, ఏబీఎన్ రీపోటర్ హన్మంతు ,తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో

# భారత తపాలా శాఖ సేవలు....



**మోమిన్‌పేట్,మేజర్ న్యూస్ (నవంబర్ 01):** భారత తపాల శాఖ సేవలు ఇకనుంచి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ప్రజలు తపాల శాఖా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ ఎస్ ఎస్ పి ఓ అన్యన్య ప్రియ, వికారాబాద్ ఐపీఓ బాలకృష్ణ తపాల శాఖ అధికారి, తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని ఆలంపల్లిలో తపాలా కార్యాలయం 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఇకనుంచి ప్రజలు స్పీడ్ పోస్ట్ లు గాని, పత్రాలు గాని, డబ్బులు పంపిన గాని పోస్టల్ శాఖ ద్వారా చేయవచ్చున్నారు. ఈ కొత్త పథకం ద్వారా ప్రజలు తపాల శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# మినీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మండల వైద్యాధికారి..



రికార్డులను పరిశీలిస్తున్న మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 01)**

కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ మినీ ఆరోగ్య కేంద్రాన్ని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చిన్నారులకు కోరింతదగ్గు, ధనుర్వాతం, పోలియో, హెపటైటిస్, మీజిల్స్ కి సంబంధించిన అన్ని టీకాలు సకాలంలో వెయ్యాలని సిబ్బందికి సూచించడం జరిగింది. అదే విధంగా మండలంలో ప్రతి బుధ, శనివారాలలో పల్లె దవాఖాన పరిధిలోని గ్రామాల్లో చిన్నారులకు పల్లె దావఖానలో టీకాలు వేయడం జరుగుతుందని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్నమ్మ, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.